సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2261 0835

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in ఫ్యాక్స్: 91 22 2266 0358

అక్టోబర్ 31, 2018

**డా. అంబేద్కర్ నాగరిక్ సహకారి బ్యాంక్ మర్యాదిత్ , గ్వాలియర్, మధ్యప్రదేశ్ పై ఆర్బీఐ నగదు జరిమానా విధింపు.**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సెక్షన్ 47A(1) (c) రెడ్ విత్ సెక్షన్ 46 (4) (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) నిబంధనల ప్రకారం, భారతీయ రిజర్వు బ్యాంకు తమకు దఖలుపరచబడిన అధికారములతో **డా. అంబేద్కర్ నాగరిక్ సహకారి బ్యాంక్ మర్యాదిత్ , గ్వాలియర్, మధ్యప్రదేశ్** పై, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సెక్షన్ 27 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) నిబంధనలను మరియు 'పర్యవేక్షణా చర్యల చట్రం' క్రింద విధించిన ఆంక్షలను ఉల్లంఘించినందులకు ₹ 50,000/- (యాభైవేల రూపాయలు) నగదు జరిమానా విధించింది.

2. భారతీయ రిజర్వు బ్యాంకు జారీ చేసిన షోకాజ్ నోటీసుకు, బ్యాంక్ లిఖిత పూర్వక సమాధానం దాఖలు చేసింది. ఈ సందర్భంగా నిజానిజాలు, బ్యాంక్ ఇచ్చిన సమాధానం మరియు మౌఖిక వినతిని పరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినవై, అవి నగదు జరిమానా విధించదగినవేనని, బారతీయ రిజర్వు బ్యాంకు నిర్ధారణకు వచ్చినది

**అజిత్ ప్రసాద్**

**అసిస్టెంట్** అడ్వైజర్

**పత్రికా ప్రకటన: 2018-2019/1008**